W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక







15-4-2026

వరంగల్




## బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపా లన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. మంగళవారం భారత రత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో గల అంబేద్కర్ విగ్రహానికి హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పూల మాల సమర్పించి మేయర్ పుష్పాంజలి ఘటించారు.




## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ సబ్ డివిజన్ లో చట్టవ్యవస్థ ను బలోపేతం చేయడం నేరాల నియంత్రణ సమర్థవం తంగా అమలు చేయడమే లక్ష్యంగా, వరంగల్ ఏఎస్పీ శుభమ్ ప్రకాష్ నగరాలే ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి రమేష్ ఆధ్వర్యంలో, స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల కు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.







# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడు

- రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య
- రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహనీయుడు
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవం
- పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్, నగర మేయర్, జిల్లా కలెక్టర్

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేడ్కర్ అందరివారని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మహా వరంగల్ బ్యూరో




# ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ సబ్ డివిజన్ పరిధిలోని మట్వాడ పోలీస్ స్టేషన్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి డా బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి, రాజ్యాంగం రూపొందించి తద్వారా దేశ ప్రజలకు కల్పించిన హక్కులను దేశానికి ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా సమానత్వం, న్యాయం, సామాజిక సేవ అనే ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ మనందరం అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

## నగర మేయర్ గుండు సుధారాణి





**మహా వరంగల్ బ్యూరో:** రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు.మంగళవారం భారత రత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో గల అంబేద్కర్ విగ్రహానికి హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పూల మాల సమర్పించి మేయర్ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా అన్ని వర్గాల వారికి న్యాయం చేసే విధంగా రాజ్యాంగాన్ని రచించడం అందులో విద్యకు అత్యంత ప్రాధాన్యాన్ని కల్పించడం విద్యా హక్కు, ఓటు హక్కు కల్పించడం జరిగిందని ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జయంతి ని నాలెడ్జ్ డే (విజ్ఞాన దినోత్సవం) గా జరుపుకోవడం జరుగుతుందని, అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తున్నారని విద్య కు అనుకూలం లేని కాలం లో ప్రతికూలం గా మార్చుకొని ఉన్నత విద్య ను అభ్యసించి రాజ్యాంగాన్ని రచించే స్థాయి కి ఎదిగారని ఎస్ సి, ఎస్ టి లకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు సమాజం లోని అన్ని వర్గాలకు న్యాయం చేశారని ఆయన ఆశయ సాధనకు పని చేయాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ముందుకు సాగాలని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళ సాకారం కావడానికి ఆయన రాసిన రాజ్యాంగమే కారణం అని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధం గా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి రాజ్యాంగమే స్ఫూర్తి అని కొనియాడారు.ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమం లో పాల్గొని ఏర్పాటుచేసిన ప్రతిజ్ఞ లో మేయర్ కలెక్టర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి హెచ్ ఓ రమేష్ పి ఆర్ ఓ ఆయుబ్ అలీ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ జే ఏ సి అధ్యక్షులు బోట్ల రమేష్ గౌరవ అధ్యక్షులు బాకం సంతోష్ ఎల్పుల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ సబ్ డివిజన్ లో చట్టవ్యవస్థ ను బలోపేతం చేయడం నేరాల నియంత్రణ సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా, వరంగల్ ఏఎస్పీ శుభమ్ ప్రకాష్ నగరాలే ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి రమేష్ ఆధ్వర్యంలో, స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల కు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్ల ను ఏసిపి కార్యాలయానికి పిలిపించి, వారి గత ప్రవర్తన, ప్రస్తుతం వారి స్థితిగతులను ఏఎస్పీ అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్ల క్రిమినల్ కార్యకలాపాలు వాటి ద్వారా సమాజం పై వాటి ప్రభావం గురించి సమగ్రంగా వివరించి వారికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా నేరప్రవర్తన కు దూరంగా ఉండాలని, భవిష్యత్తులో ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన కూడదని హెచ్చరికలు జారీ చేశారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని వారికి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, నేరాలలో పాల్గొనడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు, పిల్లల భవిష్యత్తు సమాజం పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. మంచి జీవన విధానాన్ని అలవాటు చేసుకొని, చట్టాలను గౌరవిస్తూ, పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. అనంతరం ఇన్స్పెక్టర్ బి. రమేష్ మాట్లాడుతూ రౌడీ షీటర్ల కు చట్టపరమైన చర్యల పై అవగాహన కల్పించి, పునరావృతంగా నేరాలకు పాల్పడిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీరందరూ పోలీస్ పర్యవేక్షణలో ఉన్నారని, మీ కదలికల పై నిరంతరం నిఘా ఉంటుందనీ స్పష్టంచేశారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ద్వారా రౌడీ షీటర్ల కు సానుకూల మార్గదర్శనం అందించబడింది. వారు తమ జీవన విధానాన్ని మార్చుకుని సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని హితవు పలికారు.



# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడు

- రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య
- రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహనీయుడు
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవం
- పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్, నగర మేయర్, జిల్లా కలెక్టర్





**మహా వరంగల్ బ్యూరో:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబెడ్కర్ అందరివారని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయంతి సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులను కల్పించారని అన్నారు. ప్రపంచంలోనే అద్భుతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. సమసమాజ నిర్మాణం, స్వేచ్ఛ, సమానత్వం లక్ష్యాలుగా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, అంబేద్కర్ ఒకే వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని అన్నారు. మహిళలకు ఓటు హక్కు, విద్యా అవకాశాలు, సమాన హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని సమయం, ప్రసూతి సెలవులు, లేబర్ చట్టాలు వంటి అనేక హక్కులు అంబేద్కర్ గారి కృషి ఫలితమని చెప్పారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి శక్తివంతమైన ఆయుధమని, ప్రజాస్వామ్యంలో దానిని వినియోగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయానికి రాజ్యాంగం బలమైన పునాది వేసిందన్నారు. రిజర్వేషన్లు అనేవి కోల్పోయిన హక్కులను తిరిగి పొందేందుకు కల్పించిన అవకాశమని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని, అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా పెంచాలని సూచించారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, అంబేద్కర్ మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, దేశ ఐక్యతకు రాజ్యాంగమే బలమైన ఆధారం అని అన్నారు. వివిధ మతాలు, కులాలు ఉన్నప్పటికీ దేశం ఏకత్వంతో ఉండటానికి రాజ్యాంగమే కారణమని తెలిపారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధనలో అంబేద్కర్ గారి పాత్ర విశిష్టమని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి గొప్ప హక్కు అని, ప్రజాస్వామ్యాన్ని బలపర్చేందుకు దానిని తప్పనిసరిగా వినియోగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం హక్కులతో పాటు బాధ్యతలను కూడా ఇస్తుందని, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, మెప్మా పీడీ జోనా, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, డీడబ్ల్యూవో విశ్వజ, హౌసింగ్ పీడీ సిద్ధార్థ నాయక్, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ బండారి సురేందర్, నాయకులు మంద కుమార్, పుట్ట రవి, అంకెశ్వరపు రామచంద్రరావు, చుంచు రాజేందర్ తదితరులు పాల్గొనగా వీరి తో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.





మహా పత్రిక
ANN తెలుగు

# విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవ వేడుకలు

## పాల్గొన్న వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య




**మహా వరంగల్ బ్యూరో:** అంబేద్కర్ ఆశయాల సాధనతోనే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యమని, మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి మూలస్తంభమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ వార్షికోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 10వ తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు, సామాజిక వేత్తలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని, మహిళలు బలపడితేనే కుటుంబం, సమాజం, దేశం బలపడుతుందని స్పష్టం చేశారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్న ఎంపీ డా.కడియం కావ్య సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ఒకప్పుడు మాత్రమే ఉన్న అంబేద్కర్ విగ్రహాలు నేడు దేశవ్యాప్తంగా గౌరవ స్థానం పొందడం ఆయన ఆలోచనల ప్రభావాన్ని ప్రతి బింబిస్తోందన్నారు. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. దేశంలో మనువాద భావజాలాన్ని ప్రోత్సహిస్తూ సామాజిక విభజనకు దారి తీస్తోందని ఆరోపించారు. ఎస్సీ వర్గాల హక్కులను పరిమితం చేసే చర్యలు తీసుకుంటూ, మత స్వేచ్ఛపై కూడా ఆంక్షలు విధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎస్సీలు మత మార్పిడి చేసుకుంటే హక్కులను కుదించే విధానాలు అమలు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. కేంద్ర బీజేపీ మళ్లీ ఎస్సిలను వెలివాడలకు నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లులపై స్పష్టత లేకుండా కేంద్రం వ్యవహరిస్తోందని, మహిళల హక్కుల విషయంలో గందరగోళం సృష్టిస్తోందని విమర్శించారు. ట్రాన్స్‌జెండర్ హక్కుల విషయంలో కూడా వివక్షత చూపుతూ, వ్యక్తిగత గుర్తింపును అంగీకరించని విధానాలను తీసుకువస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా పరిమితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, సమాజ సేవా భావనను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్య ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.






# గీసుగొండలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రం లో స్థానిక సిఐ డి విశ్వేశ్వర్ స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది, స్థానిక పెద్దల తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగం రచించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో ఆలోచనలు చేసి, మన దేశానికి మహత్తరమైన రాజ్యాంగాన్ని అందించారు. అంబేద్కర్ కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా గౌరవింపబడే మహానుభావుడు. లండన్ లో ఆయన నివసించిన ఇల్లు కూడా మ్యూజియం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అని మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఇందులో ఉన్న సూత్రాలు, నిబంధనలు అనేక దేశాలకు ఆదర్శంగా నిలిచాయని ఇప్పటికీ కొన్ని దేశాలు మన రాజ్యాంగం నుండి ప్రేరణ తీసుకుంటున్నాయి. అంతేకాకుండా, ఒకప్పుడు సమాజంలో ఆడపిల్లలకు సమాన హక్కులు లేని పరిస్థితి ఉండేది. కానీ అంబేద్కర్ ఆడపిల్లలకు కూడా సమాన హక్కులు ఉండాలని, తల్లిదండ్రుల ఆస్తిలో సమాన భాగస్వామ్యం కల్పించాలని గొప్ప ఆలోచన చేశారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ఆయన చూపిన మార్గమే కారణం. మన సమాజంలో ప్రతి ఒక్కరూ సమానంగా, గౌరవంగా జీవిస్తున్నామంటే అది అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అని గుర్తు చేశారు. ఆయన మన కోసం, దేశ అభివృద్ధి కోసం చేసిన సేవలను ఎప్పటికీ మర్చి పోలేమని అన్నారు. మనందరం రాజ్యాంగ స్ఫూర్తితో జీవిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరం వ్యక్తిగతంగా అంబేద్కర్ కు రుణపడి ఉండాలని సూచించారు

మహా పత్రిక
ANN తెలుగు

# బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**మహా వరంగల్ బ్యూరో:** ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు.ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగం వాహనాలు నడపటం తో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో ట్రాఫిక్ ప్రమాదాల సంఖ్య తీవ్రస్థాయిలో ఉందని, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య, ప్రస్తుతం జరిగిన హత్యల సంఖ్య కన్న తొమ్మిది రెట్లు అధికమని. ముఖ్యంగా ఈ రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ఎంతో భవిష్యత్తు వున్న యువత మరణిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం యువత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపతామేనని, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, " నో హెల్మెట్ నో ఎంట్రీ " నినాదంతో పాటు రోడ్డు నివారణకై చేపట్టాల్సిన చర్యలు గ్రామాల్లో గ్రామస్తులు తీర్మానాలు చేసుకోవడతో పాటు వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 451గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా తమ గమ్యస్థాలకు చేరుకోవాలని సీపీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్తో పాటు, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవికుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

**మహా వరంగల్ బ్యూరో:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కాశిబుగ్గ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా మరియు న్యాయవాదిగా దేశానికి అపార సేవలు అందించారని తెలిపారు. ఆయన అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడి, దళితులు మరియు మహిళల హక్కుల సాధనకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారని, సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వరంగల్ జిల్లా లో నూతన కలెక్టర్ గాని హాస్పిటల్ గాని దళిత బడుగు బలహీన వర్గాల కోసం వారికి అందుబాటులో ఉండేలా నియోజకవర్గంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. వరంగల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయిలో వైద్య వైద్య సేవలు అందేలా ఆనాడు రూపకల్పన చేయడం జరిగినది ఏ పార్టీ అధికారంలో ఉన్న దళితులు గాని బడుగు బలహీన వర్గాలకు ఒరగపెట్టినటువంటి చరిత్ర ఏమీ లేదు కేవలం టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం లో వారి అభ్యున్నతి కోసం అనేక రకమైన సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క కేసీఆర్ కు దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



